మోదీని ఓడించి...దేశాన్ని కాపాడుకుందాం

విశాలాంధ్ర - శింగరాయకొండ : బిజెపిని, ప్రధానమంత్రి మోదీని ఓడించడం ద్వారా దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్న ప్రచారాస్త్రంతో ఈనెల 29న కొండెపిలో జరగనున్న భారీ బహిరంగ సభకు ప్రతి ఒక్కరూ తరలిరావాలని కోరుతూ ఆపార్టీ నాయకులు మండలంలోని పలు ప్రాంతాల్లో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. పాకల గ్రామంలో సిపిఐ కొండెపి నియోజకవర్గ కార్యదర్శి కె.వీరారెడ్డి కరపత్రాలు పంపిణీ చేసి ప్రచారం నిర్వహించారు. ప్రచార కార్యక్రమంలో వీరారెడ్డితో పాటు స్వాములు, బలరాం, వెంకటేశ్వర్లు, మోహన్‌రావు లక్ష్మి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. 29న జరిగే సభలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య, సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు పూనాటి ఆంజనేయులు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ, సిపిఐ ఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు.

విశాలాంధ్ర
ప్రకాశం జిల్లా

ఘనంగా మంత్రి సురేష్ జన్మదినం

విశాలాంధ్ర-మార్కాపురం : మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ జన్మదిన వేడుకలు శనివారం పట్టణంలోని ఆయన కార్యా లయంలో ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో కేక్‌ను కట్ చేసి మంత్రికి స్వీట్స్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి సురేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో రాష్ట్ర వైసీపీ సెక్రటరీ డాక్టర్ ఎం షంషీర్‌అలీబేగ్, మునిసిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీకృష్ణ, మునిసిపల్ వైస్ చైర్మన్, వైసీపీ పట్టణ అధ్యక్షులు ఎస్‌కె ఇస్మాయిల్, ఎంపీపీలు కోట్ల సుబ్బారెడ్డి, పోరెడ్డి అరుణాచెంచిరెడ్డి, దొంతా కిరణ్‌గౌడ్, జడ్పీటీసీలు యేర్వ చలమారెడ్డి, పట్టణానికి చెందిన వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రభుత్వ అధికారులు ఉన్నారు. స్థానిక శామ్యూల్ జార్జి కళాశాల ఆధ్వర్యంలో మంత్రి సురేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఈశ్వరయ్య, వైస్ ప్రిన్సిపాల్ సీహెచ్ రాజబాబు, అకడమిక్ డీన్ మస్తానయ్య, దానియేల్‌లు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు.

మోదీ, జగన్‌లది కార్పొరేట్ పాలన

అభివాదం చేస్తున్న ఉభయ కమ్యూనిస్టు పార్టీల నాయకులు

- మోదీకి మళ్లీ పట్టం కడితే తిలదకాలే
- దళితులపై హత్యలు జరిగినప్పుడు మంత్రి సురేష్ ఎక్కడా..?
- కేంద్రంలో బీజేపీకీ, రాష్ట్రంలో వైసీపీకి చరమగీతం పాడాలి
- ఉభయ కమ్యూనిస్టు పార్టీల ఉద్యమాలకు ప్రజలకు కలిసిరావాలి
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ పిలుపు

విశాలాంధ్ర-ఒంగోలు : 2024 ఎన్నికలలో బిజెపి అధికారంలోకి వస్తే భారత రాజ్యాంగానికి మోడీ ప్రభుత్వం తిలోదకాలు ఇస్తుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ అన్నారు. బిజెపికొ హటావో, దేశ్‌కో బచావో నినాదంతో ఉభయ కమ్యూనిస్టు పార్టీల ఆధ్వర్యంలో దేశవ్యాపితంగా నిర్వహిస్తున్న ప్రచార భేరీ కార్యక్రమంలో భాగంగా ప్రకాశం జిల్లా ఒంగోలులోని అద్దంకి బస్టాండ్ సెంటర్‌లో గురువారం బహిరంగ సభను నిర్వహించారు. ఈ బహిరంగ సభకు సీపీఐ,సీపీఎం ఒంగోలు నగర కార్యదర్శులు పివిఆర్ చౌదరి, జి.రమేష్‌లు అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశం ప్రస్తుతం అత్యంత ప్రమాదకర స్థితిలో ఉందన్నారు. మోడీ అనుసరిస్తున్న ఆర్థిక, రాజకీయ విధానాల కారణంగా దేశం సంక్షోభంలో కూరుకుపోయిందన్నారు. 2024 ఎన్నికలలో మరోసారి బిజెపి అధికారంలోకి వస్తే దేశంలో భారత రాజ్యాంగానికి పాతర వేస్తారన్నారు. 1950లో రాజ్యాంగం దేశంలో అమలులోకి వచ్చిన నాడే ఆర్‌ఎస్‌ఎస్ పత్రిక పాంచజన్యలో తాము అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని ఆమోదించటంలేదని, మనువాద సిద్ధాంతాన్ని మాత్రమే ఆమోదిస్తామని ప్రచురించారన్నారు. కులాల మధ్య, మతాల మధ్య వివాదాలు పెట్టి శాస్వత రాజ్యాధికారం పొందాలని ఆలోచనలో బిజెపి ఉందన్నారు. హైదరాబాద్‌లో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా మాట్లాడుతూ తెలంగాణాలో బిజెపి అధికారంలోకి వస్తే ముస్లీంలకు ఉన్న నాలుగు శాతం రిజర్వేషన్ తీసివేసి దళితులకు, వెనుకబడిన తరగతుల వారికి కలుపుతామని హామీఇచ్చారన్నారు.అలాగే కర్ణాటక ఎన్నికలలో కూడా ముస్లీంలకు ఉన్న రిజర్వేషన్‌ను తొలగించి ఇంగాయత్‌లకు 2శాతం, వక్కలిగలకు 2శాతం ఇస్తామని ప్రచారం చేస్తున్నారన్నారు. ఇవి నేడు కులాలకు, మతాలకు మధ్య చిచ్చుకు కారణమవుతుందన్నారు. బిజెపి పాలనతో ప్రజ లెవ్వరూ బాగుపడలేదని, బాగుపడింది కేవలం అదానీ, అంబానీలేనన్నారు. 2014 ఎన్నికలకు ముందు అదానీ ఆస్తులు కేవలం రూ.50వేల కోట్లు కాగా, నేడు బిజెపి 9 సంవత్సరాల పాలనలో రూ.18లక్షల కోట్లకు అదానీ ఆస్తులు చేరాయన్నారు. అదానీ అవినీతి సంపాదనపై హిడెన్ బర్గ్ ఇచ్చిన నివేదికపై కూడా మోడీ నోరువిప్పటం లేదన్నారు. రాష్ట్రంలో జగన్ కూడా మోడీ మార్గంలోనే పయనిస్తున్నారన్నారు. అదానీకి ఈ పాటికే గంగవరం పోర్టు, కృష్ణపట్నం పోర్టులతో పాటుగా రాష్ట్రంలోని సోలార్ విద్యుత్‌ను అప్పగించారన్నారు. అలాగే మంత్రి వర్గం వేల ఎకరాలు ఆదానీకి కట్టబెడుతూ తీర్మానం కూడా చేశాయన్నారు. జగన్ అధికారంలోకి నాలుగు సంవత్సరాల కాలంలో సాధించిందేమీ లేదన్నారు. ఆయన కుటుంబం మొత్తం నేడు కోర్టులలోనూ, జైళ్లలోనూ, రోడ్లపైన, పోలీసులను కొట్టటం వంటి చర్యలతో ప్రతిరోజు ప్రచారంలో ఉంటు న్నారన్నారు. అధికారం కోసం సొంత వారినే హత్యలు చేసే రాజకీయాలకు జగన్ ప్రభుత్వం దిగజారిందన్నారు. సొంత చెల్లెలు షర్మిల ఒకవైపు పోలీసులను కొడుతుంటే, మరో వైపు మరో చెల్లి సునీత ఢిల్లీలో సుప్రీం కోర్టు చుట్టూ తిరుగుతుందని, జగన్ తల్లి విజయమ్మ కూడా అసహనంతో పోలీసులపై చెయ్యిచేసుకుంటూ నిత్యం వార్తలలో ఉంటున్నారన్నారు. సొంత కుటుంబ సభ్యులకే లేని ఆనందం రాష్ట్ర ప్రజలకు జగన్ ఎలా అందిస్తునాడో చెప్పాలని ప్రశ్నించారు. జగన్ నాలుగు సంవత్సరాల పాలనలో శ్రీకాకుళం పలాసా నుండి చిత్తూరు జిల్లా వరకు ఎక్కడన్నా ఒక్క రోడ్డు వేశారా, ఒక్క పరిశ్రమ తెచ్చారా, ఒక్క ప్రాజెక్టు నిర్మించారా,ఒక్క ఐటి సెక్టార్‌కు శ్రీకారం చుట్టావా అని ప్రశ్నించారు. జగన్ అధికారంలో నుండి దిగిపోయే సమయానికి రాష్ట్ర అప్పు రూ.10లక్షల కోట్లకు చేరుతుందని, దీనికి వడ్డీలు, అసలు, కిస్తీలు ఎవరు కట్టాలన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగం 35.1 శాతానికి పెరిగిందన్నారు. జిల్లాలోని యర్రగొండ పాలెంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబును తిరగవద్దని చెప్పటానికి యర్రగొండ పాలెం ఏమన్నా మంత్రి సురేష్ జాగీరా అని ప్రశ్నించారు. లోకేష్ దళితుల గురించి ఏదో మాట్లాడారని మంత్రి వీధి రౌడీలా చొక్కా విప్పి కార్యకర్తల చేత రాళ్ల దాడిని చేయించటం దుర్మార్గమన్నారు. మంత్రి సురేష్‌కు దళితులపైన అంత ప్రేమ వుంటే డాక్టర్ అచ్చెన్న ను హత్య చేసినప్పుడు ఈ మంత్రి ఏమయ్యారన్నారు. డాక్టర్ అచ్చన్న దళితుడు కాదా అని ప్రశ్నించారు. డాక్టర్ సుధాకర్‌ను పిచ్చివాడిని చేసి ఆయన చనిపోయే వరకు హింసినప్పుడు ఈ మంత్రి ఎక్కడికి పోయారన్నారు. ఎమ్మెల్సీ అనంతబాబు తన డ్రైవర్‌ను చంపి డోర్ డెలివరీ చేయటమే కాకుండా జైలు నుండి 200 వాహనాలతో గొప్ప పనిచేసిన వాడిగా జైలు నుండి బయటకు వచ్చినప్పుడు ఈ మంత్రి ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. పోలీస్ స్టేషన్‌లోనే దళిత యువకునికి శిరోముండనం చేయించిన నాడు ఆదిమూలపు మంత్రిగానే పనిచేస్తున్నారుగా అన్నారు. అప్పుడు లేని దళిత ప్రేమ ఇప్పుడు మంత్రికి ఎక్కడి నుండి పుట్టుకోచ్చిందన్నారు. రాష్ట్రంలో మంత్రులు,ఎమ్మెల్యేలు రౌడీలుగా ప్రవరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబుకు మోడీ విజన్ నచ్చిందంటే జగన్ విజన్ కూడా నచ్చినట్లే అన్నారు. మోడీ విధానంపై చంద్రబాబు స్పష్టత తెలపాలన్నారు. రానున్న ఎన్నికలలో మోడీ, జగన్‌లను ఓడించటమే లక్ష్యంగా ఉభయ కమ్యూనిస్టు పార్టీలు పని చేస్తాయన్నారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు మాట్లాడుతూ రాష్ట్రంలో బిజెపి లేదని భ్రమ పడోద్దన్నారు. బిజెపి విధానాల కారణంగా నేడు రాష్ట్రంలోకే కాకుండా ఇంటి వంటగదులలోకి బిజెపి వచ్చిందన్నారు. 2014లో గ్యాస్ బండ రూ.410 ఉంటే నేడు రూ.1200కు చేరిందన్నారు. పెట్రోల్,డీజిల్‌లు రూ.50 నుండి 110కి చేరిందన్నారు. రాష్ట్రంలో ఒక్కసీటు బిజెపి లేకపోయినా పార్లమెంట్‌లో రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నికలతోపాటుగా, అన్ని చట్టాలను తమకు అనుకూలంగా బిజెపి అమోదం చేయించుకుంటుదన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాలమేరకు రాష్ట్రం చెత్తపై పన్నువేసి చెత్త ప్రభుత్వంలా మారిందన్నారు. పవన్ కళ్యాణ్ కూడా మోడీ బోను నుండి బయటకు రావాలని హితవు పలికారు. వచ్చే ఎన్నికలలో బిజెపి ని ఒంటిని చేసి ఓడించటమే లక్ష్యంగా ఉభయ కమ్యూనిస్టు పార్టీలు పనిచేస్తున్నాయన్నారు.వీటిని ప్రజల మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమం లో సీపీఎం రాష్ట్ర నాయకులు పూనాటి ఆంజనేయులు, సీపీఐ,సీపిఎం రాష్ట్ర జిల్లా కార్యదర్శులు ఎంఎల్ నారాయణ; హనీఫ్, సీపీఐ నాయకులు ఆర్ వెంకట్రావు, ఎస్‌డి సర్దార్, సిపిఎం నాయకులు జివి కొండారెడ్డి, చీకటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బహిరంగ సభలో మాట్లాడుతున్న రామకృష్ణ

మాట్లాడుతున్న బాబురావు

సభకు హాజరైన ప్రజలు

ఇంటర్ ఫలితాల్లో 'శ్రీ నాగభైరవ' విజయభేరి

విశాలాంధ్ర-ఒంగోలు : ఇంటర్ 2023 ఫలితాలలో శ్రీనాగభైరవ ఐఐటి, జెఇఇ, నీట్ అకాడమీ విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో విజయభేరీ మోగించారు. ఓవరాల్‌గా జిల్లాలో అత్యుత్తమ పాస్ పర్సంటేజ్‌తో పాటుగా, ఉత్తమ మార్కులు సాధనలో ముందున్నారు.సీనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో కరేటి హరిణి 986/1000 మార్కులు, బైపీసీ విభాగంలో బి నందిని 980/1000 మార్కులతో ముందున్నారు. కె.ఉత్తర 978 మార్కులు సాధించారు. సీనియర్ ఇంటర్‌లో 220 మందికి గాను 75 మందికి పైగా 900 మార్కులు సాధించారు. ఇది మొత్తం విద్యార్థులలో 34శాతం కావటం విశేషం. జూనియర్ ఇంటర్‌లో వి దివ్యశ్రీ 461/470 మార్కులు సాధించారు. ఈసందర్భంగ అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను శ్రీ నాగభైరవ విద్యాసంస్థల అధినేత నాగభైరవ వీరబాబు, అద్యాపక బృందం అభినందించారు.

ఘనంగా 'ఆకుపాటి' జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-పామూరు : వైసిపి యువ నాయకులు, పట్టణ రెండవ ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్ జన్మదిన వేడుకలు ను మిత్రులు, బంధువులు పార్టీ కార్యకర్తల సమక్షంలో గురువారం ఘనంగా జరిగాయి. ఆకుపాటి మాట్లాడుతూ తన పుట్టినరోజు సందరరేగా తనకు శుభాకాంక్షలు తెలియజేసిన మిత్రులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ప్రతి సంవత్సరం తన పుట్టినరోజుక ఏదో ఒక సేవా కార్యక్రమం చేపట్టడం అలవాటన్నారు. ఈ ఏడాది రెండవ ఎంపీటీసీ పరిధిలో ఉన్న హెల్త్ అండ్ వెల్నెస్ ఆఫీసుకు ఫర్నిచర్ అందించినట్లు తెలిపారు. తదుపరి మిత్రులు ఏర్పాటు చేసిన కేకును కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ హరిబాబు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఆవుల మురళి, పుప్పాల రామ్మూర్తి, నీరు కట్టు రసూల్, ఆవుల నారాయణ, తాతిరెడ్డి మాల్యాద్రిరెడ్డి, గయాజ్, షరీఫ్, గాడి మాల కొండయ్య బండి రమేష్, తుదిమెర్ల సాయి, వెంకటేష్, భాష, సుబ్బారావు ఏంఎల్‌హెచ్‌పి జాజం సురేష్, ఏఎన్‌ఎంలు ఓ ప్రేమమ్మ, మౌనిక, సుబ్బమ్మ, ఆశా వర్కర్లు లావణ్య సావిత్రి అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

ప్రేమ జంటకు వివాహం

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని తూర్పు కోడిగుడ్లపాడు పంచాయతీ పరిధిలోని ఇరిగినేని నగర్‌కు చెందిన ఇర్ల వెంకటేశ్వర్లు, బండారు లీలావతి ఒకరినొకరు ప్రేమించుకొని కనిగిరి మాజీ ఏఎంసి చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ సహాయం కోరారు. యువతీ యువకులు వివాహం జరిపించాలని వేడుకున్నారు. ఇరువురి తల్లి దండ్రుల తో మాట్లాడి అంగీకారంతో ప్రేమ జంటకు వివాహంను చంద్రశేఖర్ జరిపించారు.

గీతా దర్శనము సచిత్ర గ్రంథం బహూకరణ

విశాలాంధ్ర-పామూరు : కనిగిరి మాజీ ఏఎంసి చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, పామూరు మాజీ సర్పంచ్ కావిటీ సుబ్బయ్య, నుచ్చు పాద ఫిషర్ మెన్ సొసైటీ మాజీ అధ్యక్షులు కౌలూరి ఖాజా రహమతుల్లాలు గురువారం మాజీ మంత్రి ముక్కు కాశిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ముక్కు కాశిరెడ్డి గీతా దర్శనము సచిత్ర గ్రంథమును బహుకరించారు. కాశిరెడ్డి మాట్లాడుతూ వేదాంత శాస్త్రం మీద మనకున్న అత్యద్భుతమైన వ్యాఖ్యానం భగవద్గీతయే అని అన్నారు. మహా సంకల్పంతో తలపెట్టిన గీతా దర్శనము పవిత్ర గ్రంథము పంపిణీ కార్యక్రమము మహా యజ్ఞం లాంటిదని ఈ మహా యజ్ఞము విజయవంతం కావాలని మనసారా కోరుకుంటున్నామని బైరెడ్డి, దారపనేని, కావిటిల్లు కాశిరెడ్డిని దుశ్శాలువతో సన్మానించి అభినందనలు తెలిపారు.

విద్య పాఠశాల అభివృద్ధిలో కాశిరెడ్డి పాత్ర కీలకం

విశాలాంధ్ర-కొనకనమిట్ల : పాఠశాల అభివృద్ధిలో ఎల్ ఎఫ్ ఎల్ హెచ్‌ఎం కాశిరెడ్డి పాత్ర అభినందనీయమని ఎంఈఓ ఎస్‌కే దాంగే షరీఫ్ అన్నారు. మండల కేంద్రమైన కొనకనమెట్ల ఎస్సీ కాలనీలో గల ఏ ఏప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం జిల్లా ఉత్తమ ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం అవార్డు గ్రహీత గాయంకాశిరెడ్డి కి గురువారం జరిగిన సన్మాన సభలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు విద్యార్థుల కు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించడంతోపాటు పాఠశాల అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. గతంలో పాఠశాలలో హెచ్‌ఎం గా పనిచేసిన మంచికల పెద్ద కోటేశ్వరరావు మాట్లాడుతూ నిబద్ధతతో పనిచేసే సిపాఠశాల కు గుర్తింపు తెచ్చారని కాశిరెడ్డి అభినందనీయుడన్నారు జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు దాసరి లక్ష్మీ గురుస్వామి మాట్లాడుతూ కాశిరెడ్డి స్ఫూర్తితో ఉపాధ్యాయులందరము చేయాలని కోరారు.

కార్మికులకు పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలి

సీపీఐ నాయకులు గుజ్జుల బాలిరెడ్డి

విశాలాంధ్ర-పీసీపల్లి : కార్మికులకు పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలని సిపిఐ పార్టీ నాయకులు గుజ్జల బాలిరెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం కాల్ మిత్ర వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఆధ్వర్యంలో స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కార్మికులతో కలిసి ధర్నా నిర్వహించారు. అనంతరం ఎంపీడీవో సెలవులో ఉండడంతో ఈఓఆర్డి డి నాగమల్లేశ్వరికి వినతిపత్రం అందజేసి కార్మికుల సమస్యలను తెలియజేశారు. బాలిరెడ్డి మాట్లాడుతూ కార్మికులకు గ్లౌజులు చీపుర్లు ఇవ్వాలని రూ 6 వేల రూపాయల నుండి పదివేల రూపాయలు వేతనాలు పెంచాలని పిఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలని కార్మికులకు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని అన్నారు. గత కొన్ని నెలల నుండి కార్మికులకు జీతాలు అందకపోవడంతో వారు వడ్డీలకు డబ్బులు తెచ్చుకొని జీవనం సాగించాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల సమస్యలను ఎన్ని సార్లు అధికారులకు తెలియజేసినా అధికారులు స్పందించక పోవడం దారుణమని అన్నారు. అనంతరం పలు నినాదాలతో ధర్నా చేయడంతో ఈవోఆర్డి నాగమల్లేశ్వరి ఈ సమస్యలను పై అధికారులకు తెలియజేసి పరిష్కరించే విధంగా చర్యలు తీసు కుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ అనుబంధ సంస్థ కార్మికులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో శ్రీ గౌతమి కళాశాల విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : ఇంటర్ ఫలితాలలో యర్రగొండపాలెం గౌతమి కాలేజీ విద్యార్థులు ప్రతిభ చాటారు. ద్వితీయ సంవత్సరం పరీక్ష ఫలితాలలో యర్రగొండపాలెం టౌన్ బైపీసీ గ్రూపు నందు 1000కి 948 మార్కులతో కె.తేజశ్విని ప్రథమ స్థానం, 927 మార్కులతో పి దీపికారెడ్డి ద్వితీయస్థానం, ఎంపీసీ గ్రూపు నందు 969 మార్కులతో ఎం పార్వతి ద్వితీయ స్థానం, ప్రథమ సంవత్సరం పరీక్ష ఫలితాలలో ఎంపీసీ గ్రూపు నందు 470కి 456 మార్కులతో డి. సంతోష్ కుమార్ ప్రథమ స్థానం, 451 మార్కులతో ఎస్కే యాస్మిన్, బైపీసీ గ్రూపు నందు 440కి 400 మార్కులతో డి విజయలక్ష్మి ద్వితీయ స్థానం, 339 మార్కులతో కే వెంకటయ్య మంచి ప్రతిభ కనబరిచారు. అత్యధిక మార్కులను సాధించిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ కనుమర్ల గుండారెడ్డి, ప్రిన్సిపాల్ గుంటక త్రిపురారెడ్డి, అధ్యాపక బృందం అభినందించారు.

గ్రామ రెవెన్యూ సమస్యలు సత్వరమే పరిష్కరించండి

విశాలాంధ్ర-తాళ్లూరు : గ్రామ రెవెన్యూ సమస్యలు సత్వరమే పరిష్కరించాలని ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు అన్నారు. మండల కేంద్రమైన తాళ్లూరులోని మండల పరిషత్ కార్యాలయ ఎంపీపీ క్యాబిన్ నందు గురువారం గ్రామ రెవెన్యూ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామాలలోని రైతు సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే సున్నితంగా వారికి వివరించి వాటిని పూర్తి చేయడానికి ప్రయత్నించాలని ఆయన తెలిపారు .ఎక్కడ ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా చూడాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మారం వెంకటరెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఐ వెంకటేశ్వరరెడ్డి, తహసిల్దార్ ఎస్ రామ్మోహన్‌రావు, డిప్యూటీ తహసిల్దార్, ఎమ్మార్ఐ రాజు, సీనియర్ అసిస్టెంట్ మూర్తి, వీఆర్వోలు పాల్గొన్నారు.

ముస్లింల రిజర్వేషన్ తొలగింపుపై ఖండన

విశాలాంధ్ర-దర్శి : దేశవ్యాప్తంగా ముస్లిం సోదరులకు రిజర్వేషన్లు తొలగిస్తామని కేంద్ర హోం శాఖ మంత్రి అమీషా మాట్లాడడం చాలా దారుణమైన విషయమని దర్శి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పుట్లూరు కొండారెడ్డి ఖండించారు. అలాగే రాష్ట్రంలో ఉన్నటువంటి తెలుగుదేశం వైసిపి జనసేన మూడు పార్టీలు బిజెపి పార్టీకి మద్దతు తెలపడం సిగ్గుచేటని కొండారెడ్డి అన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు నాలుగు నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని ఆయన అన్నారు. ఇప్పటికైనా ఆంధ్ర రాష్ట్రంలో ఉన్నటువంటి పార్టీలు ముస్లిం సోదరు లందరికీ అండగా నిలబడాలని వారికి కల్పించిన రిజర్వేషన్లకు మద్దతు తెలపాలని దర్శి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పుట్లూరు కొండారెడ్డి ప్రతిపక్ష పార్టీలను కోరారు ముస్లిం సోదరులు గమనించాలి కాంగ్రెస్ పార్టీ రిజర్వేషన్ కల్పించిన ఘనత మీకు కాంగ్రెస్ పార్టీ మాత్రమే అండగా ఉంటుందని తెలియజేస్తూ రాబోయే రోజుల్లో మీకు ఏపార్టీ అండగా ఉంటుందో తెలుసుకొని మద్దతు ఇవ్వాల్సిందిగా కోరారు.

జ్యూస్ పాయింట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-టంగుటూరు : మండలంలోని సింగరాయకొండ వెళ్లే రోడ్డులో కీర్తి మెడికల్ షాప్ ప్రక్కన పారాబత్తిన విజయ్ జ్యూస్ పాయింట్‌ను కొండేపి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ బాల వీరాంజనేయ స్వామి గురువారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ వేసవి తాపాన్ని తగ్గించు కోవడానికి ఈ జ్యూస్ పాయింట్ ఎంతగానో ఉపయోగ పడుతుందని ప్రతి ఒక్కరూ దీనిని సద్వినియోగం చేసుకోవా లన్నారు. తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కామని విజయకుమార్, టీడీపీ రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, టీడీపీ సీనియర్ నాయకులు ఈదర ప్రభాకర్, టీడీపీ గ్రామ అధ్యక్షులు కామని నాగశ్రీను పాల్గొన్నారు.

వలంటీర్ పోస్టులకు దరఖాస్తులు చేసుకోవాలి

విశాలాంధ్ర-మర్రిపూడి : మండలంలోని వివిధ గ్రామాల్లో ఏర్పడ్డ వాలంటీర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో కాసిం పీరా తెలిపారు. మండలంలో పన్నూరు, తంగేళ్ల, ఎల్లంపల్లి, కెల్లంపల్లి మర్రిపూడి పంచాయితీ, గుండ్ల సముద్రం గ్రామాల్లో ఖాళీగా ఉన్నాయన్నారు. 2023కి 18 నుండి 30 సంవత్సరాల నిండిన యువతి యువకులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హతలు అర్హులన్నారు. దరఖాస్తులను ఆన్లైన్‌లో ఈ నెల 30వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

'అమృత' విద్యార్థుల విజయభేరి

విశాలాంధ్ర - శింగరాయకొండ : ఇంటర్మీడియట్ ఫలితాల్లో శింగరాయకొండ అమృత విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు కళాశాల కరస్పాండెంట్ కెవిశేషమ్మ తెలిపారు. జూనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో కుంచాల అఖిల 470కి గాను 451, షేక్ లోషిన్ 445, దత్తాత్రేయ 443 సాధించగా, జూనియర్ ఇంటర్ సిఇసిలో కుంచాల కీర్తన 500కు గాను 439, ఎంపిసి సీనియర్ ఇంటర్‌లో మహమ్మద్ సుల్తాన్ బీ 970 మార్కులు, తన్విష్ 966,టి నందిని 960 కె దివ్యేష్ 953 మార్కులు సాధించినట్లు తెలిపారు. సీనియర్ బైపిసి విభాగంలో మెహర్ 952 మార్కులు వెన్నెల 924 మార్కులు సాధించినట్లు తెలిపారు.

మాజీ ఎంపీపీ వెంకటరెడ్డి వర్ధంతి

విశాలాంధ్ర-తర్లుపాడు : మండల కేంద్రమైన తర్లుపాడులోని స్థానిక శిరిడి సాయి బాబా మందిరంలో గురువారాన్ని పురస్కరించుకొని మాజీ ఎంపీపీ స్వర్గీయ కుందురు వెంకటరెడ్డి మూడవ వర్ధంతి వేడు కలు ఆయన కుటుంబీకులు ఘనంగా నిర్వహించారు. షిరిడి సాయిబాబా మందిరంలో పూజా కార్యక్రమాలు నిర్వహించిన నంతరం అన్నదాన కార్యక్రమం భారీ స్థాయిలో ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా మార్కాపురం నియోజకవర్గ శాసనసభ్యులు కుందురు నాగార్జున రెడ్డి పాల్గొన్నారు. ఈయనతో పాటు స్వర్గీయ మాజీ ఎంపీపీ వెంకటరెడ్డి కుమారులు అనిల్ కుమార్ రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎన్ని తోడేళ్లు ఏకమైనా జగన్‌ను ఏమీ చేయలేరు

వరికూటి అశోక్‌బాబు

విశాలాంధ్ర-శింగరాయకొండ : ఎన్ని తోడేళ్ళు ఏకమైనా జగనన్నను ఏమీ చేయలేవంటూ వైసిపి కొండెపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు పేర్కొన్నారు. తన రెక్కల కష్టంతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన జగన్‌కు అన్యాయం చేస్తే పేదవాడికి అన్యాయం చేసినట్లే అని ఆయన అన్నారు. అందుకే తారతమ్యాలు మానేసి, బేషజాలు మానేసి రానున్న ఎన్నికల్లో జగనన్న ప్రభుత్వం తిరిగి వచ్చేలా పేదవాడికి కళ్ళలో ఆనందం కనిపించేలా కలిసి పనిచేద్దాం రండి అంటూ ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బింగినపల్లి పంచాయతీ లోనీ ఎస్టి కాలనీలో గడపగడపకు మన ప్రభుత్వం కార్య క్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సింగరా యకొండ మండల వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్ రెడ్డి ఆధ్వర్యంలో అశోక్ బాబుకు మేళ తాళాలతో పాట కచేరితో ఘనస్వాగతం పలి కారు. ముందుగా బింగినపల్లి ఎంట్రన్స్ లోని ఆంజనేయస్వామి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన ఎద్దుల బండిపై వరికోటి దంపతులు ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో అశోక్ బాబు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి రెక్కల కష్టంపై వచ్చిన ప్రభుత్వంతో లబ్ధి పొంది పక్కదారులు చూస్తున్న వారు ఇకనైనా కళ్ళు తెరిచి పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శోభారాణి,చింతపల్లి హరిబాబు, శ్రీహరిరెడ్డి, బాలకృష్ణరెడ్డి, గ్రామ నాయకులు టి.యానాది, వేమూరి శ్రీనివాసులు, నూకసాని మురళియాదవ్, వెంకారెడ్డి, రఘురామయ్య, గురు నరసింహా రావు, అంకమ్మ శ్రీను, సుధా,దేవా పాల్గొన్నారు.

ప్రజాసంక్షేమం కోసం పాటుపడిన గుజ్జుల యల్లమందారెడ్డి

విశాలాంధ్ర-కనిగిరి : ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు పాటు పడిన గుజ్జుల యల్లమందారెడ్డి సేవలు చిరస్మరణీయుడనీ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వై రవీంద్రబాబు అన్నారు. గురువారం దర్శి చెంచయ్య భవనంలో స్వాతంత్ర సమర యోధుడు, కమ్యూనిస్టు పార్టీ రాజకీయ నాయకుడు మాజీ పార్లమెంటు సభ్యుడు గుజ్జుల యల్లమందా రెడ్డి 27వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. వై.రవీంద్రబాబు, ఏ ఐటియుసి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ సయ్యద్ యాసీన్, సిపిఐ మండల కార్యదర్శి రామారావు, సీపీఐ సీనియర్ నాయకులు బ్బంగి సుబ్రమణ్యం, గుజ్జుల బాలిరెడ్డి మరియు కనిగిరి సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో గుజ్జుల యల్లమందా రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రవీంద్రబాబు మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమ స్ఫూర్తితో ప్రజలకు రాజకీయ ఓనమాలు దిద్దించి, దున్నేవాడిదే భూమి దక్కాలని బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా రైతుల కోసం పోరాడిన

మహానుభావుడు గుజ్జుల యల్లమందారెడ్డిని అన్నారు. రైతుల సంక్షేమం కోసం అహర్నిశలు పోరాడి సిపిఐ జాతీయ సమితి సభ్యునిగా కేంద్ర కార్యవర్గ సభ్యునిగా అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం వ్యవస్థాపకగా పని చేయటం హర్షించే విషయమన్నారు. గుజ్జుల యల్లమందారెడ్డి 1952లో కనిగిరి శాసనసభ నియోజకవర్గం నుండి మద్రాసు శాసనసభకు ఎన్నికై 10 సంవత్సరాల పాటు గ్రామ సమస్యలు రైతులు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు అసెంబ్లీలో ఏకరువు పెట్టి విజయం సాధించిన నాయకుడు యల్ల మందారెడ్డి అన్నారు. 1962లో మార్కాపురం ఎంపీగా ఎన్నికై విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ కోసం తన ఎంపీ పదవికి రాజీనామా చేసిన మహనీయుడు అన్నారు. యల్లమందారెడ్డి వంటి మహనీయుల పోరాటాల వల్ల నాగార్జునసాగర్ వెలిగొండ ప్రాజెక్టు సాధించగలిగారు. రైతులకు సాగు ప్రజలకు తాగునీటి వనరులను కల్పించిన ఘనత కమ్యూనిస్టు పార్టీ నాయకుడైన గుజ్జుల ఎలమందా రెడ్డికి దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సమైక్య అధ్యక్షులు జిపి గాయత్రి, డీహెచ్పిఎస్ జిల్లా కార్యదర్శి పందిటి మోహన్, వెంకటేశ్వర్లు, తిరుపాలు, కిరణ్, ఆచారి, హుస్సేన్,అన్వరులా, మీరావలి పాల్గొన్నారు.

చలివేంద్రాన్ని ప్రారంభించిన రెడ్డి కార్పొరేషన్ చైర్మన్

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల పరిధిలోని సీతారాంపురం గ్రామపంచాయతీలో సర్పంచ్ మారంరెడ్డి వాణి, రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ వెంకటగిరి నియో జకవర్గ పరిశీలకులు చింతలచెరువు సత్యనారాయణరెడ్డి ప్రారంభించారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు మజ్జిగ పంపిణీ చేశారు. రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్య నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వారి వారి గ్రామాలలో సేవా కార్యక్రమాలలో భాగంగా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని వారు కోరారు. అదేవిధంగా వేసవికాలం ఎండలు ఎక్కువగా ఉన్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అవసరమైతే తప్ప ఎవరు కూడా ఎండలో తిరగకుండా ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల యువనేత సర్పంచ్ రవీంద్రారెడ్డి, వైసీపీ నాయకులు కందుల రమణారెడ్డి, కందుల యోగిరెడ్డి, లక్ష్మారెడ్డి, తిరుపతిరెడ్డి, గాయం వెంకటరెడ్డి, లక్ష్మయ్య, శివారెడ్డి, గుంటక శ్రీకాంత్, చైతన్యరెడ్డి, ఫణీంద్ర, అచ్చాల అంజి, వేశపోగు రత్నం, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు భూహక్కు పత్రాలు పంపిణీ

విశాలాంధ్ర-ముండ్లమూరు : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న బుహక్కు కార్యక్రమంలో భాగంగా రీ సర్వే పూర్తి చేసుకున్న శంకరాపురం గ్రామంలో గురువారం రైతులకు భూ హక్కు పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ఎండీ నయీమ్ అహ్మద్ మాట్లాడుతూ దీర్ఘ కాలికంగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యల పరిష్కారానికి రీ సర్వే దోహద పడిందన్నారు. మండలంలో మొట్టమొదటిగా రీ సర్వే పూర్తి చేసుకున్న శంకరాపురం గ్రామంలో రైతులకు నూతనంగా మంజూరైన భూమి హక్కు పత్రాలను పంపిణీ చేశారు. అనంతరం సచివాలయం సందర్శించి, రికార్డులు పరి శీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ టీ రవి కాంత్, వీఆర్వో బి అయ్యప్పరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

రహదారుల మరమ్మతులకు ఎస్ఐ చొరవ

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని పులిపాడు రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతుండగా వాటి నివారణకు ఎస్సై ఎల్ సంపత్ కుమార్ స్పందించాడు. ఇటీవల వరుస ప్రమాదాలతో పులిపాడు వద్ద ఇద్దరు మృతి చెందారు. దీంతో స్థానిక సర్పంచ్ ముక్కు మల్ల శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా స్పందించిన సర్పంచి ముక్కుమల్ల శ్రీనివాసరెడ్డి అండర్ బ్రిడ్జి వద్ద మరమ్మతు పనులకు శ్రీకారం చుట్టారు. దర్శి అద్దంకి ప్రధాన రహదారిలో ప్రమాదాలు జరిగే ప్రాంతంలో మట్టితోలించి గుంతలు పూడ్చారు. దీంతో రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చేశారు. దీంతో సర్పంచ్ శ్రీనివాసరెడ్డిని ఎస్సై సంపత్ కుమార్‌ను వాహనదారులు అభినందించారు.

ముండ్లమూరులో పారిశుధ్య పనులు

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండల కేంద్రమైన ముండ్లమూరులో గురువారం పంచాయతీ కార్యదర్శి ఇడమకంటి రాజశేఖర్ రెడ్డి గురువారం పారిశుద్ధ్య పనులకు శ్రీకారం చుట్టారు. ప్రధానంగా దర్శి అద్దంకి ప్రధాన రహదారి వెంబడి తమ్మలూరు వెళ్లే క్రాస్ రోడ్డు వద్ద పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని ముళ్ళ చెట్లను తొలగించారు. ఆ రహదారిలో ప్రయాణికులు వేచి ఉన్న సమయంలో మురుగు వాసనతో చాలా ఇబ్బంది పడుతూ ఉండేవారు. అక్కడ ఉన్న దుకాణ దారుల వ్యాపారులు చెత్తను ఆ ప్రాంతంలో వేయడం వలన పరిసర ప్రాంత గృహాల వారు దోమలతో మురుగువాసనతో ఇబ్బందికరంగా మారింది. దీంతో స్పందించిన పంచాయతీ కార్యదర్శి జెసిబి ద్వారా శుభ్రం చేయించారు.

ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - దర్శి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందాలని నవరత్నాల ప్రవేశపెట్టారని అందులో భాగంగా ప్రతి కుటుం బానికి లబ్ధి చేకూరుందని శాసనసభ్యులు డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ అన్నారు. గురువారం దర్శి పట్టణంలోని నాలుగవ సచి వాలయం పరిధిలో పుట్టబజార్ ప్రాంతంలో పర్యటిం చారు. అదు గడుగున ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్‌కి హారతు లు ఇచ్చి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బ్యూట °ఫికేషన్ చైర్మన్ కుమ్మిత అంజిరెడ్డి విసిరెడ్డి పాల్గొన్నారు.

నేడు ప్రచార భేరి బహిరంగ సభ

విశాలాంధ్ర-దర్శి : దర్శి పట్టణంలో ప్రచార భేరి బహిరంగ సభ స్థానిక గడియార స్తంభం వద్ద జరుగుతుందని సీపీఐ దర్శి నియోజకవర్గ మాడపాక రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి ఎల్ నారాయణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య స్థానిక సిపిఎం కార్యదర్శి తాండవ రంగారావు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. సాయంత్రం నాలుగు గంటలకు సభ ప్రారంభం అవుతుందని కామ్రేడ్స్ అందరూ హాజరు కావాలని కోరారు.

ఇంటర్‌లో 'శ్రీ ప్రతిభ' విజయకేతనం

విశాలాంధ్ర-ఒంగోలు :

2023 ఇంటర్ పరీక్షా ఫలితాలలో శ్రీ ప్రతిభ విద్యాసంస్థల విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో సంచలన విజయాలు సాధించారు. సీనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో పిచ్చపాటి తేజస్విని 989/1000 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచారు. ఆవుల శ్రీజ,మేడూరి హారిక, పచిపాల నరేష్‌కుమార్‌లు 987 మార్కులు, వెన్నా సుమిత్రాదేవి 986 మార్కులతో, గద్దం మధు, మారం రెడ్డి త్రికోటేశ్వరరెడ్డి, అనెకళ్ల సంధ్య, ఆరికట్ల దివ్యలు 985 మార్కులతో సంచలనాలు సృష్టించగా, 900కు పైగా మార్కు లను 30 మంది విద్యార్థులు సాధించారు. బైపీసీ విభాగంలో బొజ్జా పూర్ణిమ 985/1000 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచారు. జూనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో నందికంటి వెంకట తరుణ్‌కృష్ణ, ఆకుల పావని, దాసరి మమత, గూండారెడ్డి ప్రియాంక, మల్లవరపు పద్మావతిలు 464/470 మార్కులు, మద్దాల జ్ఞాపిక, వడ్లపూడి నందినీ చౌదరి, బత్తుల తిరుపతిరాయుడు 463 మార్కులు, తోట వెంకట అవినాష్ నాయుడు, కళ్లగుంట పూజిత,చామల కీర్తి,రావి మహేష్ చౌదరిలు 462 మార్కులు, పోలిశెట్టి మాధవ పూర్ణచంద్రరావు, నల్లూరి మైత్రిలు 461, కటారి సైమన్, వట్టికల్ల వెంకట పూర్ణచంద్ర, అనేకళ్ల శ్వేత, గట్టమనేని మోహిత సాయి, అనెకళ్ల నిఖితలు 460 మార్కులు సాధించారు. బైపీసీ విభాగంలో చిన్నపురెడ్డి వైష్ణవి 430/440 మార్కులు సాధించారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను శ్రీ ప్రతిభ విద్యాసంస్థల ఛైర్మన్ నల్లూరి వెంకటేశ్వర్లు, వైస్ ఛైర్మన్ నల్లూరి సీతారామాంజనేయులు, సిఇఓ నల్లూరి జయప్రకాష్ నారాయణ్, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

బాప్టిస్ట్ చర్చి నూతన మందిరం ప్రారంభం

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : శుక్ర శనిరాలలో జరిగే పెద్ద దోర్నాల టౌన్ బాప్టిస్ట్ చర్చ్ నూతన మందిర ప్రతిష్ట మహోత్సవములకు క్రైస్తవులు బంధు వులు తరలి రావాలని మార్కా పురం బాప్టిస్ట్ ఫీల్డ్ జిసి మెంబర్ పల్లె విలియం బాబు కోరారు. ముఖ్య ప్రసంగీకులుగా పిఏబిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ జిడిడి దివాకర్, డాక్టర్ జాన్సన్ మాథ్యూస్, ఎస్‌టిబిసి అసోసియేట్ జనరల్ సెక్రెటరీ రేవ డాక్టర్ సన్నీ విలాస్, ఎస్టీ బీసీ ట్రెజరర్ రేవ ఆర్‌ఆర్‌డి సజీవరాజు, ముఖ్య అతిథులుగా వెస్టన్ రీజనల్ ప్రెసిడెంట్ డాక్టర్ జకరయ్య, రీజనల్ సెక్రెటరీ ఎస్ ఇమ్మానుయేలు, రీజనల్ ప్రెసిడెంట్ రేవ యోగిరెడ్డిలు పాల్గొంటారని తెలిపారు. నూతన మందిర ప్రతిష్ట మహోత్సవాలలో క్రైస్తవులు బంధుమిత్రులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేస్తూ దైవజనుల దైవా ఆశీర్వాదాలు పొందాలని ఆకాంక్షించారు.

మంత్రి సురేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ జన్మదినం సందర్భంగా గురువారం మార్కాపురంలోని మంత్రి నివాసంలో పెద్ద దోర్నాల మండలానికి చెందిన మండల కన్వీనర్ గంటా రమణారెడ్డి, ఎంపీపీ భర్త గుమ్మ పద్మజ యల్లేస్, మాజీ జెడ్పిటిసి అమ్మిరెడ్డి రామిరెడ్డి, దోర్నాల సర్పంచి చిత్తూరు హారిక, గంటా గురువారెడ్డి, మరియు సన్నిధి కిషోర్ కుమార్, వెంకటేశ్వర్‌రెడ్డి, దోర్నాల మండలానికి చెందిన వైసిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు మంత్రి డాక్టర్ ఆదముల సురేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

'మా నమ్మకం నువ్వే జగన్'

విశాలాంధ్ర-టంగుటూరు : టంగుటూరు మండలంలోని వెలగపూడి గ్రామ పంచాయతీ నందు మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని ఎస్సీ కాలనీలో గురువారం విజయ వంతంగా ముగించడం జరిగింది. ఈ కార్యక్రమ మునకు గ్రామ నాయకులు, వలంటీర్లు విజయవంతం చేశారు.

చిరుధాన్యాల వినియోగం ఆరోగ్యానికి దోహదం

విశాలాంధ్ర-తాళ్లూరు : ఆరోగ్య, పోషక విలువలు కలిగిన చిరుధాన్యాలను వినియోగించినట్లయితే అనారోగ్య సమస్యలు దూరమై సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని మండల వ్యవసాయ అధికారి బి.ప్రసాదరావు అన్నారు. మండల కేంద్రమైన తాళ్లూరులోని ఏబిసి హై స్కూలు నందు గురువారం పాఠశాల కరస్పాండెంట్ టి.శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన చిరు ధాన్యాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల వ్యవసాయ అధికారి బి.ప్రసాదరావు మాట్లాడుతూ ఇతర ఆహార పదార్థాల తో పాటు చిరుధాన్యాలను కూడా తగిన మోతాదులో ఉపయో గించినట్లయితే సమతుల ఆహారం లభించి ఆరోగ్యం సక్రమంగా ఉంటుందని ఆయన తెలిపారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి వాటి బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్య క్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కే వెంకటేశ్వరరావు, పాఠశాల డైరెక్టర్ కే.కాలేషాబాబు విద్యార్థులు పాల్గొన్నారు.

తాగునీటి కొళాయి దగ్గర విద్యుత్ దీపాన్ని ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-కంభం : కంభం చెరువు కట్ట కు వెళ్లే దారిలో చింత చెట్టు దగ్గర ఉన్నటువంటి కొళాయి దగ్గర విద్యుత్ దీపాన్ని ఏర్పాటు చేయవలసిందిగా కంభం గ్రామపంచాయతీ 7వ వార్డు మెంబర్ అతార్ షేక్ హుస్సేన్ దాదా అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వచ్ఛమైన బోరు నీరు అక్కడ వస్తుండడంతో నిత్యము వందలాదిమంది అక్కడికి నీళ్లు పట్టుకోవడానికి వస్తుంటారు ఎండాకాలం కావడం వలన మధ్యాహ్నం సమయంలో తీవ్ర ఎండ ఉంటుంది కాబట్టి సాయంత్రం రాత్రి పూట వెళ్లేందుకు ఎక్కువ మంది ఆసక్తి చూపుతున్నారు. కావున అక్కడ చుట్టుపక్కల పొలాలు ఉన్నాయి. కాబట్టి పూర్తి చీకటిగా ఉండడంతో విష సర్పాలు తిరుగుతూ ఉంటాయి కనుక ఇక్కడ విద్యుత్ లైటును ఏర్పాటు చేసినట్లయితే ప్రజలు నీళ్లు తెచ్చుకునేందుకు చాలా అనుకూలంగా ఉంటుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. అధికారులు ఇక్కడ విద్యుత్ దీపాన్ని ఏర్పాటు చేయవలసిందిగా ప్రజలు మరీ మరీ కోరారు.

ఇంటర్‌లో 'జాహ్నవి' ప్రభంజనం

విశాలాంధ్ర-ఒంగోలు : ఇంటర్ ఫలితాలలో స్థానిక లాయర్‌పేట, సంతపేట, విఐపి రోడ్ లోని జాహ్నవి నీట్ మరియు ఐఐటి అకాడమీ ఇంటర్మీడియట్ ఫలితాలలో విజయదుందుభి మోగించింది. బైపిసి జూనియర్ ఇంటర్ 431/440 డి డానియల్ (400కు పైగా 14 మంది) బైపీసీ సీనియర్ ఇంటర్ ఏ.వైష్ణవి తులసి 982/1000 (900 కు పైగా 20 మంది) విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఎంపీసీ జూనియర్ ఇంటర్ 459/470 ఎం నిహారిక రెడ్డి (400కు పైగా 20 మంది) ఎంపీసీ సీనియర్ ఇంటర్ 956/1000 టీ.మహేంద్ర (900కు పైగా 6 విద్యార్థులు) ప్రభంజనం సృష్టించారు. జాహ్నవి నీట్ మరియు ఐఐటి అకాడమీ డైరెక్టర్ పి.జనార్దన్ విద్యార్థినీ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. అధ్యాపక బృందానికి అభినందనలు తెలిపారు.

ఇంటర్ ఫలితాల్లో 'శ్రీహర్షిణీ' విద్యార్థుల విజయభేరి

విశాలాంధ్ర-ఒంగోలు : 2023 ఇంటర్ ఫలితాలలో ఒంగోలులోని శ్రీ హర్షిణి జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యధిక మార్పులు సాధించారు. సీనియర్ ఇంటర్ ఫలితాలలో ఎంపిసి విభాగంలో ఇందుర్తి సాయి మానస 991/1000 మార్కులతో జిల్లా మొదటి స్థానాన్ని సాధించింది. రేణుకా చౌదరి 988/1000 మార్కులతో రెండవ స్థానాన్ని, పులి అమృత 985/1000 మార్పులతో మూడవ స్థానాన్ని సాధించారు.బైపీసీ విభాగంలో వి భావన, వి స్రవంతి 981/1000 మార్కులతో మొదటి స్థానాన్ని సాధించారు.ఎంఇసి విభాగంలో ఎస్‌కె నాజియా 962/1000 మార్కులతో మొదటి స్థానాన్ని సాధించింది. 980 మార్కులకు పైగా సాధించిన విద్యార్థుల సంఖ్య15, 950కిపైగా మార్కులు సాధించిన విద్యార్థుల సంఖ్య 50, 900పైగా మార్కులు సాధించిన విద్యార్థుల సంఖ్య 108 మందిగా ఉన్నారు. జూనియర్ ఇంటర్ ఫలితాలలో ఎంపిసి విభాగంలో కుంచాల మేఘన 463/470 మార్కులతో మొదటి స్థానాన్ని, చప్పిడి స్ఫూర్తి 461/470 మార్కులతో రెండవ స్థానాన్ని, ఫిజి బేగం 460/470 మార్కులతో మూడవ స్థానాన్ని సాధించారు. బైపీసీ విభాగంలో ఆవుల అర్చన 422/440 మార్కులతో మొదటి స్థానాన్ని, డి ప్రియాంక 420/440 మార్కులతో ద్వితీయ స్థానాన్ని సాధించింది.ఎంఇసి విభాగంలో 461/500 మార్కులతో మొదటి స్థానాన్ని సాధించింది. 450 మార్కులు పైగా సాధించిన విద్యార్థుల సంఖ్య 25, 400 మార్పులు పైగా సాధించిన విద్యార్థుల సంఖ్య 96 సాధించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కాలేజీలో జరిగిన అభినందన కార్యక్రమంలో కళాశాల చైర్మన్ గోరంట్ల రవికుమార్ మాట్లాడుతూ అతి తక్కువ మంది విద్యార్థినులతో ఇంతటి ఘన విజయాన్ని సాధించడాని కారుకులైన అధ్యాపక అధ్యాపకేతర సిబ్బందికి అభినందనలు తెలియజేశారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ గోరంట్ల కవిత, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కరణం నారాయణ, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ దాది ఆంజనేయులు, పీజీ కోఆర్డినేటర్ శ్రీనివాస రెడ్డి తెలియజేశారు.

'శ్రీ సరస్వతి' ప్రభంజనం

విశాలాంధ్ర-ఒంగోలు : ఇంటర్మీడియట్ 2023 పరీక్ష ఫలితాల్లో శ్రీ సరస్వతి విద్యార్థిని విద్యార్థులు విజయదుందుభి మోగించారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర పరీక్ష ఫలితాల్లో 470 మార్కులకు 466 మార్కులతో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించారు. స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన విద్యార్థులు కె.సాయికిరణ్ 466/470, ఎస్ అక్షయ 465/470, ఎస్ ఇంద్రసేనారెడ్డి 465/470 సాధించారు. 470కు 466 మార్కులపై ఒకరు, 465 మార్కులు ఇద్దరు, 464 మార్కులు 11 మంది స్టేట్ థర్డ్ ర్యాంక్ సాధించారు. ఈ ఫలితాలను సాధించిన విద్యార్థిని విద్యార్థులను శ్రీ సరస్వతి విద్యాసంస్థల చైర్మన్ కరెస్పాండెంట్ ఆవుల వెంకటరమణారెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో రమణారెడ్డి మాట్లాడారు.

మహిళలు అన్ని రంగాల్లో పోటీ పడాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : మహిళలు స్వశక్తిగా అభివృద్ధి చెందాలంటే అన్ని రంగాల్లో పోటీపడి అభివృద్ధి దిశగా పయనించాలని జన శిక్షణ సంస్థాన్ ప్రోగ్రాం అధికారి కే శ్యామ్ సునీల్ అన్నారు. మండలంలోని ఈదర గ్రామంలో నైపుణ్య అభివృద్ధి, ఔత్సాహిక మంత్రిత్వ శాఖ వారి ఆధ్వర్యంలో జన శిక్షణ సంస్థాన్ డ్రెస్ మేకింగ్ శిక్షణ కార్యక్రమాన్ని ఈదర గ్రామ సర్పంచ్ వంగల పద్మావతి శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. శ్యామ్ సునీల్ మాట్లాడుతూ శిక్షణ నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాల ద్వారా అవకాశాలను మెరుగు పరుచుకొని అభివృద్ధి చెందాలన్నారు. సర్పంచి పద్మావతి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ పాక్షిక అక్షరాస్యులకు, గృహనీలకు శిక్షణ ద్వారా నైపుణ్యాలను తెలియజేసి వారు అభివృద్ధి దిశగా పొందేందుకు అవగాహన కల్పించాలన్నారు. దళిత రిసోర్స్ సెంటర్ ప్రకాశం జిల్లా కోఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ సమాజంలో ప్రతి మహిళా ఏదో ఒక రంగాన్ని ఎంచుకొని ముందుకు వెళ్లి ఆర్థికంగా స్థిరపడాలన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ లీడర్ కాలువ సువర్ణ రాజు, ఎం సుశీల, రమేష్, జీవరత్నం పాల్గొన్నారు.

సాయిబాబా ఆలయంలో పూజలు

విశాలాంధ్ర-తాళ్లూరు : మండల కేంద్రమైన తాళ్లూరు పంచాయతీ పరిధిలోని కొత్తపాలెం గ్రామంలో గల షిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం నుండే ఆలయ పూజారి సాయిరాం బాబా మూలవిరాట్‌ను పట్టు వస్త్రాలతో, పూల మాలలతో అందంగా అలంకరించి కాకడ హారతి ప్రత్యేక కార్యక్రమాల ద్వారా పూజా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాల నుండి భక్తులు పాల్గొని నైవేద్యాలతో బాబాకు మొక్కలు తీర్చుకుంటున్నారు.

ఘనంగా మంత్రి సురేష్ పుట్టినరోజు

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ పుట్టినరోజు వేడుకలు గురువారం యర్రగొండపాలెంలోని ఆర్ అండ్ అతిథి గృహంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, అభిమానులు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచు కున్నారు. ఏఎంసీ చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ ఒంగోలు మూర్తి రెడ్డి, యర్రగొండపాలెం ఎంపీపీ దొంతా కిరణ గౌడ్, యర్రగొండపాలెం మండల కన్వీనర్ ఓబుల్ రెడ్డి, పుల్లలచెరువు మండల కన్వీనర్ రెంటపల్లి సుబ్బారెడ్డి, యర్రగొండపాలెం సర్పంచ్ అరుణా రాయ్, త్రిపురాంతకం ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

పోరాటాల యోధుడు గుజ్జుల

విశాలాంధ్ర-పామూరు : భూ పోరాటాల యోధుడు గుజ్జుల యలమందారెడ్డి అని జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ మౌలాలి అన్నారు. మాజీ పార్లమెంట్ సభ్యులు, భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ నాయకులు కామ్రేడ్ గుజ్జుల ఎలమందారెడ్డి 26వ వర్ధంతి సందర్భంగా స్థానిక సిపిఐ కార్యాలయంలో గుజ్జుల చిత్రపటానికి పూలమాలతో ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మౌలాలి మాట్లాడుతూ వెంకటగిరి జమీందారు వ్యవస్థకు వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడి వేల ఎకరాలను పేద ప్రజలకు పంచిన ఘన చరిత్ర గుజ్జుల ఎలమందారెడ్డి ది అని, అలాగే పశ్చిమ ప్రాంత ఆశాజ్యోతి వెలుగొండ ప్రాజెక్ట్ సాధన కోసం ముఖ్యపాత్ర పోషించాడని కొనియాడారు. విశాఖ ఉక్కు సాధన కోసం అసెంబ్లీలో తన శాసనసభ సభ్యత్వానికి రాజీనామా చేసిన మహనీయుడు గుజ్జుల ఎల్లమందరెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పోతుల ప్రభాకర్, కనిగిరి నియోజకవర్గ సహాయ కార్యదర్శి వజ్రాల సుబ్బారావు, అర్ సూరిబాబు, ఏఐటీయుసి నాయకులు నరసింహారావు, అబ్బిశెట్టి, మోహన్ రావు, రఘునాథరెడ్డి, మహేష్, చాంద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

జాతీయ ఉత్తమ సేవారత్న పురస్కారం అందుకున్న సుధాకర్ యాదవ్

విశాలాంధ్ర-కొమరోలు :

అమ్మ ఫౌండేషన్ కోశాధికారి సుధాకర్ యాదవ్‌కు అలనాటి మేటి టివి సినీనటి పూర్ణిమ చేతుల మీదుగా విశ్వజనని జాతీయ ఉత్తమసేవారత్న అవార్డ్ అందుకున్నారు. పల్నాడు జిల్లా నసరావుపేటలో జరగిన విశ్వజనని ప్రధమవార్షికోత్సవం వేడుకలో భాగముగా టివి, సినీ మరియు సేవారత్న అవార్డ్స్ కార్యక్రమం ఎటన్ గ్రాండ్ కన్వక్షన్ హాల్ ప్రకాష్ నగర్ నందు జరిగింది. కొమరోలు మండలం హసనపురం గ్రామానికి చెందిన సమాజ సేవకులు బోనేని వెంకటేశ్వర్లు అమ్మ ఫౌండేషన్ సేవాసంస్థ స్థాపించిన మూడు దశబ్దాల కాలంనుంచీ దాతల సహకారంతో వికలాంగులకు విల్చైర్స్ పంపిణీ, గర్భిణి మహిళలకు మరియు తలసేమియా బాధితులకు రక్తదానం, తల్లితండ్రులు లేని నిరుపేద విద్యార్థుకు బుక్స్ పంపిణీ అలాగే వారికి హాస్టల్ వసతి కల్పించటం, అనాథ శరణాలాయలకు, గ్రామ పుణ్యదేవస్థానల అభివృద్ధికి తోడ్పాటు అందించినటువంటి సేవాకార్యమాలకు గాను సేవారత్న అవార్డ్ ప్రముకులచే అందుకున్నట్లు అమ్మ ఫౌండేషన్ కోశాధికారి సుధాకర్ యాదవ్ తెలిపారు. సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో జబర్దస్త్ స్కిట్స్, కూచిపూడి, భరతనాట్యం,

ఏకపాత్రాబినయం, సిని సంగీత విభావరి వినోద కార్యమాలు జరిగాయి. ఈ కార్యమానికి నటులు రాజేంద్ర అధ్యక్షత వహించారు. అనేకమంది టివి సినీ నటులను కలిసే అవకాశం ఈ అవార్డ్ ద్వారా వచ్చింది. విద్యార్థుల కోసం సమాజం కోసం అనేక సేవా కార్యమాలు చేసి పేరు పొందాను. నైతిక విద్య ద్వారానే సమాజం బాగుపడుతుంది మంచి వ్యక్తిత్వం ద్వారానే మంచి సమాజం ఏర్పడుతుంది. నాలోని ప్రతిభను గుర్తించి సేవారాత్న అవార్డ్ అందించిన విశ్వజనని ఫౌండేషన్ ఛైర్మన్ బోగ్గారపు బ్రహ్మానందంకి కార్యవర్గ సభ్యులు సునీతారెడ్డి, సంధ్యారెడ్డి పాల్గొన్న తోటి అవార్డ్ గ్రహీతలందరికీ దన్యవాదములు తెలిపారు.

రావూరి వెంకట సుబ్బయ్య మృతి



విశాలాంధ్ర-టంగుటూరు : రావూరి వినీల మెమోరియల్ ఫౌండేషన్ చైర్మన్ రావూరి వెంకట సుబ్బయ్య బుధవారం సాయంత్రం 8 గంటల సమయంలో టంగుటూరు లోని స్వగృహం లో తుదిశ్వాస విడిచారు. ఆయన కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం తుదిశ్వాస విడిచారు. టంగుటూరులో గురువారం మధ్యాహ్నం అంత్యక్రియలు జరుగుతాయని ఆయన కుమారుడు ఫౌండేషన్ కో చైర్మన్ రావూరి తిరుమల రాధా కృష్ణ తెలిపారు. టిడిపి నాయకుడు దామచర్ల సత్య భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.

ఉత్తమ ఫలితాలు సాధించిన వెంగమాంబ కళాశాల విద్యార్థులు

విశాలాంధ్ర-పామూరు : బుధవారం వెలువడిన ఇంటర్మీడియట్ ప్రథమ ద్వితీయ సంవత్సరముల ఫలితాలలో శ్రీ వెంగమాంబ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలను సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ లో డి. వైష్ణవి 979, బైపీసీలో పి.ప్రియాంక 961 మార్కులను సాధించగా, సిఇసిలో కే. కీర్తి 957 మార్కులు సాధించి జిల్లా స్థాయి ర్యాంకును పొందారు. ప్రథమ సంవత్సర ఫలితాలలో ఎంపీసీలో పి విష్ణువర్ధన్ 457/470, షేక్. తాహిద్ 454, ఎస్ బాల శ్రీధర్ 453 మార్కులు సాధించగా, బైపీసీ లో షేక్



నజియా తస్లీమ్ 411/440 మార్కులు సాధించగా, సీఇసి లో జే. హేమ భాగ్యలక్ష్మి 469/500 మార్కులు సాధించి జిల్లా స్థాయిలో ర్యాంకు పొందారు. అత్యుత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థుల ను కళాశాల ప్రిన్సిపాల్ షేక్ షమీర్, అధ్యాపక బృందం అభినందించారు.